## 292 పాపము సార్వత్రికము

రా – కేదారగౌళ | తా – త్రిపుట

నిజముగాఁ పరిశుద్ధు డొకఁ డీ – నేలపై లేఁడు = [1]వృజినములచేఁ జెడిన మదిని బ –విత్రమూలం బెటుల [2]బొడమును ॥నిజము॥

1. [3]దురిత లతలకు [4]మూలకందము – దుస్స్వభావము దానిఁ గూడిన – నరులలోఁ బరిశుద్ధ విధు లె – న్నటికిఁ గనరావు = [5]నెరవుగా సద్ధర్మములనే [6]తెఱఁగుననుఁ [7]గావింప నేర్తురు – ధరణి లోపల ముసిఁడి చెట్టున – చెఱకు రస ముండునె తలంపగ ॥నిజము॥

2. మనసు క్రియ లన్నిటికి మూలం – బనుచు శాస్త్రము పల్కు మఱి యా – మనసు శుచిగాకున్న నగునే – తనకు క్రియాశుద్ధి = [8]అనిశ మా హృదయము దురిచ్ఛల – [9]నలరి [10]మిధ్యాసక్తి నుండఁగ – ఘనతగల సత్కార్య ముల నిల – మనుజుఁడె [11]ట్లొ నరింపఁజాలును ॥నిజము॥

3. నిరతమును పాపాగ్నిచేతను – గరగుచున్న మనంబులోపల – పరమ ధర్మము భక్తి ఎటువలెఁ – బాదుకొని యుండున్ = నిరపరాధి యొకండు లేఁడని – నిక్కముగఁ గనవచ్చుచున్నది – పరమ దేవుఁడు క్రీస్తు కృతమునఁ– పాపులను రక్షింపవలయును ॥నిజము॥

– పురుషోత్తము చౌధరి

## 293 పాపుల స్నేహితుడు

రా – మోహన | తా – ఏక

పాపులకు సఖుండు – మన ప్రాపు యేసె సుమండి – భువి – పాపులకు సఖుండు ॥పాపులకు॥

1. రండి రండి మిత్రులార – నిండు ధైర్య పడండి వేగమె = దండైన యండ మన – కుండు యేసుండని ॥పాపులకు॥

2. దాహ మణంచు దేవ వాక్యము – దేహధారులార రండి = దేహీ యన విహీనుల – సాహాయ్యము నోహో యని ॥పాపులకు॥

---

[1]పాపములచేత. [2]పులును. [3]పాపమును తీగలకు [4]వేరు, గడ్డ [5]చక్కగా [6]విధముగా [7]చేయలేరు. [8] ఎల్లప్పుడు [9] సంతోషించి [10] మాయ [11] చేయగలుగును



3. ద్రవ్య మించుక లేని విక్రయ – మయ్యె యీ యేసయ్య రక్తము = చేయలే మయ్యె మన – మయ్యె దుర్నయ్యముల్ ॥పాపులకు॥

4. నిండు మనసు గలిగియే – సండఁజేర రండి వేగమె = నిండు ప్రియుండు న – ఖండ పురుషుండని ॥పాపులకు॥

5. నింద లన్ని పొంది ప్రభుని – మందలో వెలుఁగొందరే తతిఁ = పొం దుగ నిందలో – నుందు రానందమున ॥బాపులకు॥

## 294 క్రీస్తుని గొప్పతనము

రా – హిందూస్థాని తోడి | తా – ఆది

యేసునే సేవింపరండి – మోసపోకండి – ప్రభు = దోసములను బాపు నండి – దొడ్డ ప్రభువండి ప్రభు ॥యేసునే॥

1. దేవుఁ డీతఁడే సుమండి – దిగులుపడకండి – మన = చావు నొంది లేచెనండి – జీవ మితఁడండి – ప్రభు ॥యేసునే॥

2. పాపులను ప్రేమించె నండి – ప్రాణ మిడె నండి – ప్రభు = దాపుఁజేరి వేఁ డ రండి – దయామయుఁడండి – ప్రభు ॥యేసునే॥

3. నరకబాధ నొందె నండి – నరులకొర కండి – ప్రభు = దురితములను బాపు నండి – దుఃఖపడకండి – ప్రభు ॥యేసునే॥

– ఎన్.డి.ఏబెల్

## 295 మానవ పతనము

రా –శంకరాభరణము | తా – త్రిపుట

మన మొదటి తల్లిదండ్రులల్ – మాయకు లోనైరి – అన్నలారా = వారి కనుగొనలకు సిగ్గు – గదుర మోములు వంచి – రన్నలారా ॥మన॥

1. తమ నగ్నతను జూడఁ దా మొప్ప లేరైరి – అన్నలారా = కొన్ని – యమరిన మఱ్ఱాకు – లంగంబులను గట్టి – రన్నలారా ॥మన॥

---

[1] కలుగఁగా [2] ముఖములు.